వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 02 జూలై 2024

## ప్రజల సమస్యలను ప్రత్యేక శ్రద్దతో పరిష్కరించాలి

రాయచోటి, జులై 1, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జేసీ పర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్‌ఓ సత్యనారాయణరావు, ఎస్డీసీ రామ సుబ్బయ్య ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే అర్జీలకు నిర్ణీతక ఆల పరిమితిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలి, జవాబుదారితనంతో సమస్యలపై సకాలంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

కడప వైద్యవిభాగం, జులై 1, ప్రభాతవార్త:

27వ డివిజన్, అక్కాయపల్లెలో తెదేపా అధ్యక్షులు, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ జరిగింది. తెదేపా నగర కార్యదర్శి జలతోటి జయకుమార్, వార్డు ఇన్‌ఛార్జి జలతోటి అనిత, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నభీకోట శ్రీను ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా పండుగలా పింఛన్లు

- పాల్గొన్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, ఇన్‌ఛార్జి బీటెక్ రవి - ప్రతి గ్రామంలో పాల్గొన్న కూటమి నాయకులు - అడుగడుగునా సీఎం చంద్రన్న చిత్రపటానికి పాలాభిషేకం







పులివెందుల, జూలై 1, ప్రభాతవార్త ః

పులివెందుల నియోజకవర్గమంతా సోమవారం పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని తొండూరు, లింగాల, సింహాద్రిపురం, పులివెందుల పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి)లు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో కూటమి నాయకులు పింఛన్ల పంపిణీలో సచివాలయం ఉద్యోగులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, బీటెక్ రవిలు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలలో ఒకటైన పింఛన్ల పెంపు చేసి లబ్ధిదారులకు అందించి మాట నిలబెట్టుకున్నారన్నారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఉదయం 5.00గంటల నుంచే ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిలు పులివెందులలో జెండానువీధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నగదును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏడాదికి రూ.250పెంచారని, అలా కాకుండా చంద్రబాబునాయుడు ఒకేసారి రూ.3వేలు నుండి రూ.4వేలకు పెంచి ఇవ్వడంతో పాటు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి మూడు నెలలకు రూ.3వేలు కలిపి మొత్తం రూ.7వేలు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. మరో మూడు నెలల్లో మిగిలిన హామీలను అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. మావలన జరిగే మంచిని చూసి వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పింఛను లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, భూమిరెడ్డి సాయిశ్రీనివాసరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్‌బాషా, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**- వేంపల్లెలో ః**

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేంపల్లెలో సోమవారం తెల్లవారుజామునే వృద్ధాప్య, వితంతువులకు రూ.7వేలు పింఛను డబ్బులు అందించారు. ప్రియాతోటలో టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, జయరామిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, ఎంపీడీవో దివిజసంపతి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డిలు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు మొదటినెలే సామాజిక పింఛన్ల మొత్తాన్ని పెంపుదల చేసి లబ్ధిదారుల ఇళ్లవద్దకే పంపించారన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో టీడీపీ నాయకులు, అధికారులతో కలిసి పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో భద్ర, భాస్కర్, జబీబుల్లా, శేషారెడ్డి, వక్ప, దర్బార్, జగన్, ఈశ్వరయ్య, హరి, వేమకుమార్, మహమ్మద్, పాల్గొన్నారు.

## జిల్లాలో వేడుకగా పింఛన్ పంపిణీ..!

- పాల్గొన్న ఎన్టీఏ కూటమి నేతలు - చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు



(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లాలో వేడుక వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్య క్రమయం సోమవారం జరిగింది. జిల్లాలోని 6 అసెంబ్లీ సెగ్మెంట్లలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు అనేక గ్రామాల్లో పింఛన్‌దారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నేతల పాలాభిషేకాలు నిర్వహించారు. జిల్లాలోని 2,23,436 మంది పింఛన్‌దారులకు నేరుగా ఇళ్ల వద్దకే సచివాలయ సిబ్బందితో కలిసి వెళ్ళి పింఛన్‌ను ఎన్టీఏ కూటమి నేతలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇళ్ళవద్ద అందుబాటులో లేని పింఛన్‌దారులకు మంగళవారం ఇళ్ళవద్దకే వెళ్ళి పింఛన్‌ను అందించడం జరుగుతుందని అధికారులు తెలిపాలరు. ప్రతి పింఛన్ దారునికి రూ.7000ల ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను పంపిణీ చేశ్వారు. ఎన్నికల ముందు ఎన్టీఏ కూటమి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా, ముఖ్యమంత్రి గా చంద్రబాబు తొలి మూడవ సంతకం చేసిన విధంగా రూ.3000ల పింఛన్‌కు రూ.4000గా పెంచడమే కాకుండా, ఏప్రిల్, మే, జూన్ నెలల పింఛన్ పెంపు రూ.3000 ల కలిపి రూ.7000లను పంపిణీ చేశారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా క్రింద పింఛన్‌దారులకు రూ. 151.44 కోట్లు పంపిణీ చేయనున్నట్టు కూడా అధికారులు తెలిపారు. గతంలో వాలంటీర్లతో పింఛన్లను పంపిణీ చేసే సంప్రదాయానికి స్వస్తిపలికి సచివాలయ సిబ్బంది చేతే పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయించడం జరిగింది. జిల్లాలో పలు రకాల పింఛన్‌దారులను 196443 మంది ఉండగా, దివ్యాం గులు 26993 మంది ఉన్నారు. కాగా దివ్యాంగులకు రూ.3000 ఉన్న పింఛన్ ఒకేమారు రూ.6000కు పెంచి పింఛన్‌ను పంపిణీ చేశారు. జిల్లాలో ఉదయం నుండే ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి ఎన్టీఏ కూటమి నేతలతో కలిసి

మిగతా 3లో

## పులివెందులలో సుందరీకరణకే పరిమితమైన జగన్ అభివృద్ధి పనులు

- అరాచకత్వం, కక్షసాధింపు, రాక్షసపాలన జగన్ లక్ష్యాలు - అభివృద్ధి, సుపరిపాలన అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- జగన్‌ను నిశ్శబ్దంగా ఇంటికి పంపిన ఓటర్లు - రెడ్డిగారి వాసు, రామగోపాల్‌రెడ్డి, బీటెక్ రవి

పులివెందుల, జూలై 1, ప్రభాతవార్త ః

పులివెందుల పట్టణంలో జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పరిపాలన కాలమంతా సుందరీకరణ పనులకే పరిమితమైందని, అభివృద్ధి మాత్రం శూన్యమని, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచకత్వం, రాక్షసపాలన, కక్షసాధింపు చర్యలు పరిపాలన లక్ష్యాలుగా పెట్టుకుని పరిపాలన చేశాడని, రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, సంపదనంతా దోచుకునే ప్రయత్నం చేశారని, అందుకే ప్రజా ఓటర్లు కూడా అయ్యా వద్దు బాబు జగన్ అంటూ నిశ్శబ్దంగా ఓటు అనే ఆయుధంతో ఇంటికి పంపించారని తెదేపా జిల్లా నాయకులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవిలు అన్నారు. పులివెందుల పట్టణంలోని డీఎన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పరిపాలన అంతా కూడా పులివెందులలో సుందరీకరణ పనులు చేపట్టడానికే సమయం అయిపోయిందని, ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. 40 సంవత్సరాలకు పైగా వైఎస్ కుటుంబాన్ని పులివెందుల ప్రజలు ఆదరిస్తోంటే ఆయన మాత్రం ప్రజలకు మొండిచేయి చూపారన్నారు. ఎక్కడికక్కడ పనులన్నీ అసంబద్ధంగా ఉన్నాయన్నారు. పులివెందులకు జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు వచ్చిన సమయంలో సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే తిరగబడ్డారంటే ఎంత అసమర్థ పాలన అందించారో అర్థమవుతోందన్నారు. వేంపల్లె, పులివెందులలో చేపట్టిన రోడ్డు పనులన్నీ పూర్తి కాక అస్తవ్యస్తంగా ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పనులన్నింటినీ పూర్తిచేసేలాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు. ఇచ్చిన



ఎన్నికల హామీలన్నింటినీ కూడా మూడు నెలల్లో అమలు చేయడం జరుగుతుందని, ఆ దిశగా ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయన్నారు. యువతకు ఉద్యోగ కల్పన కోసం, పరిశ్రమల నిర్మాణాల కోసం చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అసంబద్ధమైన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం వలన వేల ఉపాధ్యాయ పోస్టులు తగ్గిపోతాయన్నారు. నేడో, రేపో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించడమే చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పులివెందుల అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయిస్తామని, వచ్చే ఎన్నికల్లో మంచి చేస్తున్న టీడీపీ అభ్యర్థికి పులివెందుల ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మద్దూరి వెంకటరామిరెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

కడప వైద్యవిభాగం, జులై 1, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఏపీ మాలమహానాడును మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాకట విజయశేఖర్ అన్నారు. నగరంలోని ఏపీ మాలమహానాడు నగర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జాకట దినేష్, నగర అధ్యక్షుడు డేవిడ్ సత్యరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. అనంతరం నియోజకవర్గ యూత్ వింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## వైకాపాది దోపిడీ రాజ్యం టీడీపీది రామరాజ్యం

తంబళ్లపల్లె, జులై 1, ప్రభాతవార్త:

వైకాపాది దోపిడి రాజ్యమని టీడీపీది రామరాజ్యమని నవ్యాంధ్ర నిర్మాత సీఎం చంద్రబాబునాయుడు పాలనతోనే ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారడం ఖాయమని తంబళ్లపల్లె తెదేపా ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి కొనియాడారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సుడిగాలి పర్యటనతో ప్రభుత్వం పెంచిన రూ.4వేలు, మూడు మాసాల అదనపు పింఛను రూ.3వేలు కలిపి రూ.7వేలు పంపిణీ జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పింఛన్ల పండగ కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, మండల పార్టీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, నారాయణస్వామిరెడ్డి, సురేంద్ర, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, మనోహర్, లోకనాథ్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, తంబళ్లపల్లె మహిళా నాయకురాలు సిద్దమ్మ, రామచంద్ర, రామలింగారెడ్డి, శంకర్‌రెడ్డి, పురుషోత్తం, నరసింహులు, శ్రీనివాసులు, చలపతి నాయుడు, బేరి శ్రీనివాసులు, సోమశేఖర్, మ్యాజికల్ శివ, సుబ్రమణ్యం, పీర్ల మాబు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ

సంబేపల్లె, జులై 1, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం అధికారులు ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి ఓ పండగ వాతావరణంలో వృద్ధులకు, వితంతువులకు ఏప్రిల్, మే, జూన్ నెలలోనే రూ.3వేలు కలిపి రూ.7వేలు పింఛన్లు అందజేశారు. శెట్టిపల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డి, మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రెడ్డయ్యలు పింఛన్లు అందజేశారు.

## పింఛన్‌దారుల ఆరాధ్యదైవం చంద్రబాబు..!



రాజంపేట, జూలై 1 (ప్రభాతవార్త)

రాష్ట్రంలోని 65 లక్షల మందికి పైగా పింఛన్‌దారులకు ఆరాధ్యదైవంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మారారని రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి వెంకట సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోలి పంచాయితీలో రూ.7000ల ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హుదారులకు పోలి సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు సంక్షేమ పండుగ ప్రారంభమైందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా పింఛన్లు రూ.4000 పెంచుతూ ఏప్రిల్, మే, జూన్ నెలల పింఛన్ పెంపు రూ.3000ను కలిపి రూ.7000లను పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైన ఘట్టంగా పేర్కొన్నారు. గత ఐదేళ్ల కాలములో విడతల వారి పెంపు వల్ల ప్రతి ఒక్క పింఛన్‌దారుడు 32000 రూపాయలు నష్టపోయినట్టుగా ఆయన పేర్కొన్నారు. ఇంక ప్రతి నెల 4వేల రూపాయల పింఛన్ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్‌దారులకు అందించనుందన్నారు. పింఛన్‌దారులు పింఛన్ అందుకునే విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా సత్వరం అధికారులు పరిష్కరించి పింఛన్ అందించాలని కోరారు. రాష్ట్రంలోని పింఛన్‌దారులకు ఆపద్బాంధవుడిగా మారిన చంద్రబాబునాయుడుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పండుగలు అనేకం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రానున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలకు రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో ఒక జవాబుదారాతనంతో పనిచేస్తున్నట్టు పోలి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు.

## వైకాపా ప్రభుత్వంలో స్కీమ్‌లన్నీ స్కాములే

పీలేరు, జూలై01 ప్రభాతవార్తః

అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి కలికిరి, పీలేరు, కేవి.పల్లె, కలకడ, గుర్రంకొండ మండలాల్లో ఉదయం 6 గంటల నుంచి సుడిగాలి పర్యటన చేసి గ్రామ, వార్డు సచివాలయ క్షేత్రస్థాయి సిబ్బందితో వద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పండుగ వాతావరణంలో సామాజిక పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా పీలేరు పట్టణంలోని యల్లమందక్రాస్‌లోని ఏపీఆర్ఆర్ఎం చరణ్‌కుమార్‌రెడ్డి ఇంటి దగ్గర తేనీటి విందులో పాల్గొని అనంతరం యల్లమందక్రాస్, కట్టువకాలువ వీధి, శ్రీనాథపురం కాలనీ బండ్లవంక ఏరియాలో పెన్షన్ల పంపినీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వద్దులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లువేసి గెలిపించారో వాటిని నెరవేర్చడమే ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సామాజిక పెన్షన్ ప్రధాత, ప్రజా సంక్షేమ పథకాల రారాజు స్వర్గీయ ఎన్టీఆర్ పేరు ప్రతిపాదించిన ఎన్టీర్ భరోసా పథకంతో అందజేయడం జరిగిందన్నారు. సామాజిక పెన్షన్ రూ.3వేలు ఇస్తున్న పెన్షన్ రూ.4వేలు, మూడునెలల బకాయిలతో పాటు రూ.7వేలు అందిస్తూ దివ్యాంగులకు రూ.3వేలు ఇస్తున్న పెన్షన్ రూ.6వేలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి 5వేల నుంచి రూ.15వేలు, కిడ్నీ కాలేయం , గుండె మార్పిడి చేసుకున్నవారికి రూ.5వేలు నుంచి రూ.10వేలుకు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికి మీ సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన రోజునుం చే మీకు మంచి చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.



పీలేరు నియోజకవర్గంలో 42,620 మంది లబ్దిదారులు ఉండగా రూ.28,75,15,500లు అందజేయడం జరుగుతుందని, శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని, 4408 కోట్లు రూపాయలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, తహశీల్దారు మహబూబ్‌బాషా, వెలుగు ఏపీఎం లక్ష్మణ్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు , వీఆర్వోలు సచివాయల సిబ్బంది, తెదేపా సీనియర్ నాయకులు కోటపల్లె బాబురెడ్డి,పురం రామమూర్తి,శ్రీకాంత్‌రెడ్డి, అమర్నాధరెడ్డి ,రెడ్డెప్పరెడ్డి, కంచిసూరి, హరి, చరణ్‌కుమార్‌రెడ్డి, లద్దూజాఫర్, మల్లెల రెడ్డిబాషా, షౌకత్‌అలీ, నల్లారి రియాజ్, చాంద్‌బాషా, శ్రీనాధరెడ్డి, రమణారెడ్డి, బాబ్జిరెడ్డి, స్పోర్ట్సు మల్లి, ఖాదర్, చిన్న, సురేష్, మౌలా, చంద్రయ్య, ఎమ్మార్పీయస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్, చరణ్‌కుమార్, రెడ్డికుమార్, సాధన రెడ్డిబాష, రెడ్డెమ్మ, మీనాకుమారి, చందన, కళావతి, వాణి, చంద్రమ్మ, రమాదేవి, తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు అందరికి కతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

పంచాయతీ కార్యదర్శి గురుమోహన్

పీలేరు, జూలై 01 ప్రభాతవార్తః

పంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది, కార్మికులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ గ్రామ పంచాయతీ పరిధిలోని సురక్షిత మంచినీరు. వీది లైట్లు, మురుగునీటి కాలువలు, పారిశుద్ధ్య పనులపై శ్రద్ధ చూపి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పట్టణంలోని వాటర్ ప్లాంట్ పని చేసే కార్మికులు తమ వరకు ఫిర్యాదులు రాకుండా సేవలు చేయాలన్నారు. పట్టణంలో తాగునీటి పైపులు లీకేజీ వంటి సమస్యలు తలెత్తకుండా దోహదపడాలన్నారు. మొండి బకాయిలు వసూళ్లపై దష్టి సారించి పంచాయతీ దష్టి సారించి పంచాయతీ అభివద్ధికి పాటు పడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## 10వ వార్డులో పింఛన్లు పంపిణీ



**ప్రొద్దుటూరు, జూలై 01, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డులో రాష్ట్ర తెలుగు యువత అదికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లను లబ్దిదారులకు సోమవారం ఉదయాన్నే పంపిణీ చేశారు. గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వృధ్ధులకు ఏప్రిల్ నుండి 3000 నుండి 4000 రూపాయల వరకు పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా జూలై 1వ తారీకు ఉదయాన్నే స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతులమీదుగా 7వేల రూపాయల నగదును పంపిణీ చేశారు. దీంతో అధికారం చేపట్టిన రెండు వారాలలోగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘణత చంద్రబాబుకే దక్కిందని ఎమ్మెల్యే కొనిఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రఘునాధ రెడ్డి, శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫారంలో చోరి

**దువ్వూరు, జూలై 01, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సంగటిదిమ్మాయపల్లె గ్రామపొలాల్లో విద్యుత్ శాఖకు చెందిన ట్రాన్స్‌ఫారంలో కాపర్ వైరు, ట్రాన్స్‌పారంలో ఉన్న ఆయిల్ చోరికు గురైనట్లు ఏఈ వీరారెడ్డి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ట్రాన్స్‌ఫారంను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులోఉన్న వైర్‌ను, ఆయిల్‌ను దొంగతనం చేశారని పేర్కొన్నారు. ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## పాలన మొదలైన వెంటనే విమర్శలా



**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 01, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాలన పూర్తి స్థాయిలో మొదలవ్వక ముందే విమర్శలు చేయడం ఏమిటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నూతన ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల నుంచి సంవత్సరం రోజుల పాటు విమర్శలు చేయనని చెప్పి, ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటై నెల రోజులు పూర్తి కాకమునుపే విమర్శలు గుప్పించడం సరికాదన్నారు. చంద్రబాబు విజన్, పాలనాదక్షతపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని వివరించారు. మెడా డీఎస్సీ విశయంలో 5సంవత్సరాల పాటు ఒక్క జాబ్ వదలని వైసిపి విమర్శించడం సరికాదన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే 16000 పోస్టులు వదిలారని, భవిష్యత్తులో అన్ని రకాల ఉద్యోగాలు వదులుతారని వివరించారు. అదేవిధంగా వృధ్ధాప్య, వితంతు పింఛన్లు విశయంలో 4000కు పెంచి ఏప్రిల్‌నుంచి బకాయిలు కలిపి జూలైలో 7000ఇస్తామని చెప్పారని, చెప్పిన విధంగా ఇచ్చారని, వికలాంగులకు 6000 చేస్తామని, మంచానికి పరిమితమైన వారికి 10,000 డయాలసిస్ పేషంట్లకు 15000 ఇస్తామని మారతమే చెప్పారని తెలిపారు. గత ప్రభుత్వం మధ్యపాన నిశేధం, సీపీఎస్ రద్దు, కడప స్టీల్ ప్లాంట్ నిర్మించలేదని, అమరావతి రాజధాని నిర్మాణం జరగలేదని గుర్తు చేశారు. నిర్మాణత్మక విమర్శలు చేయాలని హుందాగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు, మాజీ కౌన్సిలర్ తలారిపుల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే

**దువ్వూరు, జూలై 01, ప్రభాతవార్త:**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సిబ్బంది ఘణంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హేమలత, వికిసిత, రోహిణీలను ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వైద్యులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో 2వ ముఖ్యమంత్రిగా బిషాన్ చంద్రరాయ్ ప్రముఖ వైద్యుడిగా, డాక్టర్‌గా అలాగే సీఎంగా వైద్యరంగానికి అందజేసిన సేవలను గుర్తించి గౌరవ సూచికంగా పుట్టినరోజైన జూలై 1ని భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవంగా 1991లో ప్రకటించిందన్నారు. అప్పటి నుండి వైద్యుల దినోత్సవాన్ని డాక్టర్లు నిర్వహిస్తూ వైద్యరంగంలో అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, చంద్రమౌళి, స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పర్సన్ - ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరణ

**రాయచోటి, జులై 1, ప్రభాతవార్త:**
జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పర్సన్ ఇన్‌ఛార్జిగా జిల్లా మార్కెటింగ్ అధికారి టి.త్యాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ పాలక మండలి సభ్యులను ప్రభుత్వం రద్దు చేస్తూ జూన్ 28న ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గతంలో జిల్లాలో రైల్వేకోడూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, పీలేరు, అంగళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీల కాల పరిమితి ముగిసింది.



అలాగే మదనపల్లె, రాజంపేట, వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు వ్యక్తిగత కారణాలతో ఇటీవల రాజీనామా చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం అన్నమయ్య జిల్లాలో 8 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పర్సన్ ఇన్‌ఛార్జిగా జిల్లా మార్కెటింగ్ అధికారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం త్యాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ కమిటీల లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## లబ్దిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆది

**ముద్దనూరు, జూలై 01, ప్రభాతవార్త:**
ముద్దనూరు మేజర్ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం ఉదయం 7:30 నిమిషాలకు ప్రారంభమైంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.7000 పింఛన్ మొత్తాన్ని అర్హులకు అందిస్తుంది. లబ్దిదారులు ఇంటికి వెల్లి స్వయంగా పింఛన్ జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు కలిసి లబ్దిదారులకు అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇప్పటివరకు పింఛన్ దారులకు రూ.3000 చొప్పున అందుతుండగా ముఖ్యమంత్రి తాజాగా మొత్తాన్ని ఒకేసారి 1000పెంచి రూ.4000 చేశారన్నారు. దీంతో పాటు ఏప్రిల్ నుంచి పెంచిన మొత్తాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిన హామీ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు 1000చొప్పున కలిపి 7000లను సోమవారం పంపిణీ చేశారు. అదేవిధంగా లబ్దిదారులతో మాట్లాడుతూ పెన్షన్‌లో 28రకాలు ఉన్నాయని లబ్దిదారులు అర్హులైన ప్రతి ఒక్కరూ ఎండీఓ కార్యాలయంలో ఆప్లై చేసుకోవాలని తెలిపారు. వీటిని కూడ త్వరలోనే మంజూరు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు



ఆర్డీఓ శ్రీనివాస్ మరియు ఎండిఓ చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, బిజెపి లీడర్ కటికరెడ్డి మధుసూధన్ రెడ్డి, డిటి వరదకిశోర్ రెడ్డి, బడుగు సురేష్, ట్రాన్స్‌పోర్ట్‌రాము, తెలుగుదేశం మండల నాయకులు చింత శివరామిరెడ్డి మరియు బిజెపి మండల అధ్యక్షుడు రాజుల సురేంద్రనాధ్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నందం సుబ్బయ్య హత్య కేసును సీఐడి చేత విచారించాలి

**ప్రొద్దుటూరు, జూలై 01, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరులో కిరాతకంగా హత్యకు గురైన నందం సుబ్బయ్య హత్య కేసును సిఐడీ చేత విచారణ జరిపించాలని టిడిపి జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ బాబును కోరినట్లు టిడిపి ఇన్చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన నివాసంలో నందం సుబ్బయ్య భార్య, తల్లితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన బామ్మర్ది బంగారు రెడ్డి, అన్న కిరణ్ కుమార్ రెడ్డి అరాచకాలను నందం సుబ్బయ్య ఎక్కడ బయటపెడతాడోనని అతి కిరాతకంగా మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్మికులు, వైసీసీ నాయకులు, సామాన్య ప్రజల ఎదుట హత్య చేశారన్నారు. నందం సుబ్బయ్య కేసులో దోశులను కఠినంగా శిక్షించాలని, ఈ కేసును సీఐడికి అప్పగించాలని మంత్రి నారా లోకేష్ బాబును కోరామని ఆయన దానికి సానుకూలంగా స్పందించి నందం సుబ్బయ్య కుటుంబానికి న్యాయం జరిగేవరకు అండగా ఉంటామన్నారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో అసలు దోషులకు శిక్ష పడేంత వరకు ముందుకుపోతామన్నారు. అనంతరం నందం సుబ్బయ్య భార్య అపరాజిత మాట్లాడుతూ నా భరనతను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన బామ్మర్ది బంగారుమునిరెడ్డి, అప్పటి మున్సిపల్ కమీషనర్ రాధారెడ్డి కుట్ర పన్ని హత్య చేయించారని ఆరోపించారు. నా భర్త అంత్యక్రియలకు హాజరైన టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు సమక్షంలో పోలీసులు కమీషనర్ రాధాను, బంగారు మునిరెడ్డిని హత్య కేసులో ముద్దాయిలెగా చేరుస్తామని చెప్పి ఇంతవరకు



పోలీసులు ఏమి చేయలేదన్నారు. ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు చేస్తున్న అరాచకాలను ప్రశ్నించినందుకే నా భర్త నందం సుబ్బయ్యను హత్య చేయించారన్నారు. నందం సుబ్బయ్య హత్య జరిగినప్పుడు చాలా మంది అక్కడ ఉన్నారని దయచేసి ఆరోజు ఏం జరిగిందో సమాచారం ఉంటే ఇవ్వాలని ఆమె కోరారు. నా భర్తకు జరిగినట్లు వేరే బీసీ నాయకునికి జరగకుండా ఉండేందుకు పోరాటం చేస్తున్నానన్నారు. త్వరలోనే నందం సుబ్బయ్య హత్య కేసు గురించి చంద్రబాబు నాయుడును కలవడానికి వెళుతున్నానని ఖచ్చితంగా నందం సుబ్బయ్య హత్య చేసిన వారికి శిక్షపడేలా చేస్తామన్నారు.

## పండుగ వాతావరణంలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**బద్వేలు అర్బన్, జూలై 1, ప్రభాతవార్త :**
2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెటుకుని రూ.4వేలు పెన్షన్ గడిచిన మూడు నెలలు రూ.3వేలు కలిపి మొత్తం రూ.7వేలు అర్హులైన లబ్దిదారులకు తెల్లవారుజామునే వారి ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వడం జరిగిందని టీడీపీ నాయకులు పీవీఎన్.ప్రసాద్, టీడీపీజిల్లా వానిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కనమర్లపూటి ప్రసాద్, రాగిమాను ప్రతాప్‌కుమార్, ఎస్ఎంఆర్-2 చికెన్ సెంటర్ సయ్యద్ ఖాజా, అశోక్‌నగర్ ఊరిబిండి నరసింహారెడ్డి, సింగసాని విజయ్‌కుమార్ (బుజ్జి), షరీఫ్, 16వ వార్డు ఇన్‌చార్జి లకిడి విజయ్, నాగరాజుపల్లె మస్తాన్‌బాబు, భూపాళం రాఘవ,భూషణం, జహంగీర్‌బాష, షేక్ మహబూబ్ బాష అలంగీర్, తుడిమెళ్ల సురేష్ , దర్శి వెంకటసుబ్బయ్య, చెవుల క్రిష్ణమూర్తి, ప్రజారాజ్యం వెంకటసుబ్బయ్య, గంగసాని వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మిత్తికాయల సునీత, మిత్తికాయల రమణ, గనమంతు శివ, హజరత్, హరి, పద్మ, ఎస్ఎం.బాషతో పాటు పలువురు నాయకులు అన్నారు. సోమవారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డి ఆదేశాల మేరకు పలువురికి పెన్షన్‌ను పండుగవాతావరణంలో అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు ఎన్నికలలో ఇచ్చి



న హామీ మేరకు మాట తప్పకుండా నేడు అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమం అర్హులైన వారికి అందించడం జరిగిందన్నారు. అనంతరం పలు వార్డులలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించారు.

## బచ్చు సునీల్‌కు ఘన సన్మానం

**మైదుకూరు జులై 1, ప్రభాతవార్త :**
డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం మైదుకూరు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరఫి డాక్టర్ వివన్ బచ్చు సునీల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వివన్.రవి ప్రసాద్, ట్రెజరర్ వివన్ పేగు రామ్మోహన్,డిస్ట్రిక్ ట్రెజరర్ కెసిజిఎఫ్ అనుమల వేణు గోపాల శెట్టి,డిస్టిక్ కెసిజిఎఫ్ ఇంచార్జి సూరె సుబ్బరాజా,రీజియన్ చైర్మెన్ సబ్బతి గోపాల్, రిజియన్ సెక్రటరీ ఇమ్మడిశెట్టి సతీష్,మరియు క్లబ్ సభ్యులు వివన్ డివి సురేంద్ర, వివన్ మాలపాటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్దానాలతో ప్రజలు మోసపోయారు

**పోరుమామిళ్ల, జూలై 1 (ప్రభాతవార్త):**
గత ఎన్నికలలో తాము ఓడిపోయామని చంద్రబాబును నమ్మిన ప్రజలు మోసపోయారని, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వాస్తవానికి మరో ఏడాది వరకు ప్రతిపక్ష నేతగా తమకు పని ఉండదని భావించామని అయితే ఎన్‌డీఏ ప్రభుత్వం తమకు అంత సమయం ఇవ్వలేదని పేర్కొన్నారు. నెల రోజులు కాకముందే ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సి వస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా రూ.3 వేలు ఉన్న వృద్దాప్య పెన్షన్ రూ.4వేలకు పెంచడంతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి వ్యత్యాసాన్ని కలిపి రూ.7వేలు జూలై 1నచెల్లిస్తామని గుర్తు చేశారు. ఈ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ.3 వేలనుంచి రూ.6వేలకు పెంచడంతో పాటు మూడు నెలల వ్యత్యాసాన్ని కలిపి రూ.15వేలు చెల్లించాల్సి ఉందన్నారు. మంచానికే పరిమితమైన వారి పెన్షన్‌ను రూ.5వేలు చెల్లిస్తామని చెప్పారన్నారు. దయాలసిస్ పేషంట్లకు రూ.10వేలు ఉన్న పెన్షన్‌ను రూ.15వేలకు పెంచుతామని తెలిపారని ఈ ప్రకారం మూడు నెలల వ్యత్యాసాన్ని కలిపి రూ.30వేలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు చెప్పిన ప్రకారం ఈ నెల వివిధ రకాలుగా పెంచి ఇవ్వాల్సి ఉండగా కేవలం వృద్దాప్య, వితంతు పెన్షన్లు మాత్రమే పెంచిమూడు నెలల వ్యత్యాసాన్ని కలిపి ఇస్తున్నారని, మిగతా పెన్షన్‌లను పెంచలేదని స్వయంగాఅధికారులు , పెన్షన్‌దారులు చెబుతున్నారన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగులతో పన్షన్ పంపిణీ చేస్తున్నారని, దీనిని బట్టి వాలంటీర్ల వ్యవస్థకు మంగళంపాడినట్లేనన్న అనుమానం వ్యక్తమవుతోందని ఆయన చెప్పారు.

## మాట నిలబెట్టుకున్న చంద్రబాబు, పవన్

**బద్వేలు, జూలై 1 ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని అవ్వా,తాతలందరికీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు రూ.7వేలు పెన్షన్‌ను ఇవ్వడం జరిగిందని, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బసివి రమేష్ అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో ఎన్‌టీఆర్ భరోసా పథకాన్ని వృద్దులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆదినారాయణ, లకిడి నరసయ్య, ఆదిలక్షుమ్మ, ఆవుల వెంకటరమణ, జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య, అనిల్‌కుమార్, సురేంద్ర, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిపాళెం తిప్పమీద దేవుని హుండీలు ప్రత్యక్షం

**బద్వేలు, జూలై 1 ప్రభాతవార్త :**
పట్టణంలోని లక్ష్మిపాళెం తిప్పమీద దేవుని హుండి ప్రత్యక్షమైంది. దుండగులు ఎక్కడో దేవాలయానికి కన్నం వేసి హుండిని తీసుకువచ్చి పగులకొట్టి అందులోని నగదు తీసుకుని హుండిని లక్ష్మిపాళెం తిప్పమీద వదిలేసి వేసినట్లు సమాచారం. సోమవారం గ్రామస్థులు అటుగా వెళ్లడంతో హుండీ ప్రత్యమవ్వడాన్ని చూసి అవాక్కయ్యారు. దేవుడి హుండి చెరువు సమీపంలో ఎందుకు ప్రత్యక్షమైందని ఆరాతీశారు. ఈ హుండిమీద మాధవరాయునిపల్లె అని ఉండగా, ఇచ్చిన దాతలు రామసుబ్బారెడ్డి, లక్షుమ్మలుగా కనబడుతోంది. ఏ దేవాలయానికి సంబంధించిందో తెలియదు గానీ ఆదివారం అర్థరాత్రి దుండగులు చుట్టుపక్కల గ్రామాలలోని దేవాలయంలో చోరీకి పాల్పడి హుండిని తీసుకెళ్లారు.

## పింఛను పంపిణీలో తెలుగుదేశం నేతలు, అధికారులు

**మైదుకూరు రూరల్, జులై 01,ప్రభాతవార్త:**
కడప జిల్లా మైదుకూరు మండలంలోని వనిపెంట ఏరియా గ్రామాలు,జీవి సత్రం ఏరియా పంచాయతీ గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛనీ కార్యక్రమంలో పిలుపుమేరకు ప్రతి గ్రామంలో పంచాయతీలలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో అధికారులు పించిని పంపిణీ చేశారు. తెలుగుదేశం నేత నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్ ముందు ప్రచారంలో పింఛన్ పెంచి ఇస్తామని ప్రకటించడంతో అధికారంలోకి వచ్చి మొదటి సంతకం చేయడమే కాకుండా పింఛను పెంచి పంచడంలో మాట నిలబెట్టుకున్నారని పింఛను తీసుకున్న వారు తెలియజేశారు. పంపిణీ కార్యక్రమంలో అధికారులు రేషన్ కార్యకర్తల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డీఎస్సీ గురించి మాట్లాడే నైతికత వైసిపికి లేదు

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 01, ప్రభాతవార్త:**
డీఎస్సీ గురించి మాట్లాడే నైతికత వైసీపీకి లేదని టిడిపి నాయకులు జబీవుల్లా అన్నారు. సోమవారం స్థానిక వన్‌టౌన్ సమీపంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డీఎస్సీపై మాట్లాడే నైతికల వైసిపికి లేదన్నారు. గత 5సంవత్సరాల పాటు ఒక్కసారి కూడ డీఎస్సీ వదలకుండా ఎన్నికలకు ముందు 6000పోస్టులు వదిలారని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే 16000పోస్టులు వదిలారని వివరించారు. ఒకటేవ తేదీ సందర్భంగా ఎన్నికలలో బాబు ఇచ్చిన పెన్షన్ హామీ నెరవేర్చారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తనను ఓడించారని, ప్రజలు మోసపోయారని అన్నారని కానీ వైసిపికి వేయి రూపాయల పెన్షన్ పెంచడానికి 5సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. సచివాలయం సిబ్బంది ప్రస్తుతం పెంచిన పింఛన్ దాదాపు 90శాతం పెన్షన్ పంపిణీ చేశారని, సంవత్సరం వరకు మాట్లాడనని తెలిపిన మాజీ ఎంఎల్ఏ రాచమల్లు, ప్రస్తుతం టిడికి పార్టీకి వస్తున్న ఆదరణ ఓర్వలేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. వరద నాయకత్వంలో ప్రొద్దుటూరులో తామంతా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సన్మానం

**పులివెందుల టౌన్, జూలై 1, ప్రభాతవార్త ః**
అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవిక్లబ్, వనితక్లబ్, అవోపా సంఘాల ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ ఆదినగేష్, డాక్టర్ మేడం సుధీర్‌కుమార్, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ విద్యావతి, డాక్టర్ హరిణిలను వాసవిక్లబ్, వనితక్లబ్, అవోపా సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. **– వేంపల్లెలో ః** ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడేది వైద్యులేనని రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ వైద్యనాథన్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుబ్బారెడ్డిలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే జాతీయ పోస్టల్ వర్కర్స్‌డే సందర్భంగా వేంపల్లెలో పోస్టుమ్యాన్ ఆవుల వెంకట శివయ్యను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.

## పదవీకాలంలో ప్రజలకు మంచి సేవలు అందించాలి

**రాజుపాళెం, జూలై1, ప్రభాతవార్త.**
మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో కంటివైద్యాధికారి వై.వి.ప్రతాపరెడ్డి జూన్30వతేదిన పదవీ విరమణ పొందిన సందర్భంగా సోమవారం ఆరోగ్యకేంద్రంలో పదవీవిరమణ ఆత్మీయసన్మాన కార్యక్రమంను బందుమిత్రులు, తోటి అధికారులు, సిబ్బంది వైద్యాధికారులు మంజుల, నిఖిలల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అథిధిగా హాజరైన యన్‌జిఓ అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడు తూ పదవీబాధ్యతులు చేపట్టిన ప్రతి ఉద్యోగి ప్రజాసేవలో విధినిర్వహణ సక్రమంగా నిర్వహించి అందరి మన్ననులు పొంది పదవీవిరమణ పొందేరోజు ఆప్రజలు మనసేవలకు దూరం అవ్వుతాఉన్నామని,మనం చేసిన బాధ్యతతో కూడిన విధులు నిర్వహించిన సేవగురించి కొనియాడాలని దీంతో ప్రతిఅధికారి గర్వపడతారని తెలిపారు. ప్రతాపరెడ్డి సేవలు ప్రశంసనీయమని ఒడిదుడుకులు ఎదురైనా ప్రజలకోసం పనిచేశారని అన్నారు ఈకార్యక్రమంలో డాక్టర్లు మంజుల,నిఖిల,డిపియం అధికారి సునీత, శివప్రసాదరెడ్డి, చంద్రమౌళి, రామసుబ్బయ్య, శివరామానుజ,మధుసూధన్, తదితరులు పాల్గొని ప్రతాపరెడ్డి సేవలను కొనియాడి ఆయన దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెడ్డిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్



**పుల్లంపేట, జూలై 01, ప్రభాతవార్త:**
పుల్లంపేట మండల పరిధిలోని రెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం స్థానిక మాజీ సర్పంచ్ రొంపిచర్ల మురళీ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కోడలు శిరీష రెడ్డి హాజరై వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వచ్చిన అందరికి రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రొంపిచర్ల మురళీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రమైన పుల్లంపేటలో స్థానిక తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ, సుబ్రహ్మణ్యం, రెడ్డిపల్లి వీఆర్వో రాధ తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో పెంచిన పింఛన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**ప్రొద్దుటూరు, జూలై 01, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డులో టిడిపి నాయకులు తలారి రమేష్ కాచన శ్రీనివాసుల రెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం 3000 నుండి 4000వరకు అంతేకాకుండా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడ పెంచిన పింఛన్లను వర్తింపజేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా సోమవారం ఉదయాన్నే పెంచిన 7వేల రూపాయల నగదు పింఛన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అర్హత గల వారికి సంక్షేమ పథకాలు



**దువ్వూరు, జూలై 01, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అదికారంలోకి వచ్చి 20రోజుల సమయంలోనే తాము ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు వివిధ రకాల పెన్షన్లను పెంచి ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపారు. అలాగే బోగస్ పింఛన్లు ఎక్కడైన ఉంటే ఏరివేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అవినీతి అనే పదం లేకుండా పరిపాలన కొనసాగిస్తామని అందుకు నియోజకవర్గంలోని అందరూ అధికారులు సహకరించాలన్నారు. అలాగే దువ్వూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎక్కువ శాతం పంపిణీ చేయడంతో అధికారుల పనితీరును మెచ్చుకున్నారు. సాయంత్రంలోగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ సుగుణశ్రీ మాట్లాడుతూ మండలంలో 98శాతం పింఛన్లను పంపిణీ చేశామన్నారు. 7470మందికి నాలుగు కోట్ల 96లక్షల రూపాయలు గ్రామ సచివాలయ సిబ్బంది వద్ద అందుబాటులో ఉంచామని మిగతా మూడు శాతాన్ని కూడ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమారాణి, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పాపినేని రాంబాబు, జిల్లా తెలుగు రైతుసంఘం అధ్యక్షుడు నారపురెడ్డి సంజీవరెడ్డి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నివారణ టీకాల పంపిణీ



**పులివెందుల రూరల్, జూలై 1, ప్రభాతవార్త ః**
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో క్షయవ్యాధి నివారణకు టీకాలు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం పెద్దరంగాపురం సచివాలయంలోని ఏఎన్ఎం ప్రశాంతి, ఆశా వర్కర్ పద్మావతిలు క్షయవ్యాధి నివారణకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం క్షయకు సంబంధించిన బీసీజీ టీకాలను అక్కడున్న వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దరంగాపురం గ్రామంలో ఎవరికి అనారోగ్య సమస్యలు ఉన్నా తమకు సమాచారం అందిస్తే వారి ఇళ్లవద్దకు వెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

WANTED

Diploma E.E.E : O.C.,O.C.,B.C - D for the post of High skilled Contract Labour and 10th Pass Bc-D(w) for the post of Un-Skilled Contract Labour M/S S.N. Constructions

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

నిరుపేదలైన వృద్దులు, వికలాంగులు, బుద్దిమాంద్యుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం పట్టణంతో పాటు రూరల్ మండలంలో ఎమ్మెల్యే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రకారం జులైనెలలో పెంచిన రూ.4వేల పెన్షన్‌తో పాటు గత మూడునెలల రూ.3000తో పాటు వృద్దులకు రూ.7వేలు పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిరుపేదలను పూర్తిగా విస్మరిస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలోని 42సచివాలయ పరిధిల్లో రూ.7కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా అధికమొత్తంలో వృద్దులకు పెన్షన్లు ఇవ్వడంతో వారి మొఖాల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. ప్రతినెల 1వ తేది ఉదయమే సచివాలయ ఉద్యోగుల ద్వారా విధిగా పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ జరుగుతుందన్నారు. అంతేకాకుండా అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తొందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరిప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ భానుప్రసాద్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అమ్మచెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో సోమవారం డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యులు చిన్నారులకు, వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డిఎస్‌పి కుమారుడు సాయిరాఘవేంద్రరెడ్డి జ్ఞాపకార్ధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా డిఎస్‌పి మాట్లాడుతూ వెలుగు స్కూల్‌లో బుద్దిమాంద్యులకు సేవలు అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. వృద్దులకు, దివ్యాంగులకు చేస్తున్న సేవలు అమోఘమన్నారు. అనంతరం తాలూకా సిఐ శేఖర్ జన్మదినంను పురష్కరించుకొని కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## 3న జిల్లా జూనియర్ ఫుట్‌బాల్ జట్లు ఎంపిక

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పోతబోలు వద్ద ఉన్న శ్రీవేద ఉన్నత పాఠశాలలో ఈనెల 3న మధ్యాహ్నం 3గంటలకు జిల్లా జూనియర్ అమ్మాయిలు, సబ్‌జూనియర్ అమ్మాయిలకు ఫుట్‌బాల్ జట్టు ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ సభ్యులు దిలీప్‌కుమార్, మురళీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు ఆధార్‌కార్డు, పుట్టినరోజు సర్టిఫికెట్‌ను తమవెంట తెచ్చుకోవాలన్నారు. సబ్‌జూనియర్‌లకు 1.1.2011నుంచి 31.12.2012లోపు జూనియర్ బాలికలు 1.1.2008నుంచి 31.12.2010లోపు జన్మించి ఉండాలన్నారు. వివరాలకు 9502074146, 9703282672 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్యేచే ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరం ప్రారంభం

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్బంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని అందించడం అభినందనీయమన్నారు. బెటర్‌లైఫ్ ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ దివ్య, దీప్తిలను ఈ సందర్బంగా అభినందించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్స్‌డే సందర్బంగా అంగన్‌వాడీలకు ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం అందించడం అభినందనీయన్నారు. ప్రజలందరికి ఉచిత వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజేశ్వరి, హరీంద్రనాథ్‌శర్మ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ది

నందలూరు, జులై 1, ప్రభాతవార్త:



2024 ఎన్నికల హామీలను అమలు చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ది సంక్షేమం అనేవి రెండు కళ్ళుగా ముందుకు దూసుకుపోయే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను ఎన్టీఆర్ పెన్షన్ కానుక అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విజయశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత అమలు చేసిన సూపర్ సిక్స్ లో మొదటి అయిన ఎన్టీఆర్ పెన్షన్ కానుక 4000 మరియు గడిచిన మూడు నెలల కాలానికి 3000 కలిపి 7000 అందించడంలో చంద్రబాబు నాయుడు విజయం సాధించారని అన్నారు. తాను ఇచ్చిన మేనిఫెస్టో అమలు పరచడంలో వెనకడుగు వేయని రీతిలో ముందుకు సాగిపోతూ ఉండటం హర్షనియామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త నేర చట్టాలతో ప్రజల హక్కులకు విఘాతం

కడప లీగల్, జులై 1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని వాటి అమలు తక్షణం ఆపివేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్యలు డిమాండ్ చేశారు. 95% వరకు పాత సెక్షన్లను నంబర్లు మార్చడం, ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లకు దేశ ప్రజలందరికీ సంబంధం లేని భాషలో పేర్లు పెట్టి గందరగోళపరిచే విధంగా ఉన్నాయని వీటిని అర్థం చేసుకోవడానికి మరో 20 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందన్నారు. పోలీసు అధికారి ఇచ్చే ఆదేశాలు వినకపోతే 24 గంటలు నిర్బంధించవచ్చని అనుమానం మీద పోలీసులు 24 గంటల పాటు పౌరులను నిర్బంధించవచ్చని ఈ చట్టం చెబుతోందని ఇది ప్రస్తుతం ఉన్న చట్టాలకు విరుద్ధమని ఉన్నత న్యాయ స్థానాలు ఇచ్చిన తీర్పులకు విరుద్ధమన్నారు. కొత్త నేర చట్టంలో ఇంకా చాలానే హక్కులను హరించే విధంగా ఉన్నాయని వీటిని అమలు చేయడం తక్షణమే ఆపకపోతే రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ దేశ వ్యాప్త ఆందోళనకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగముని, సీనియర్‌న్యాయవాదులు రాజ్‌కుమార్ రాజు ఆనంద్ కుమార్, ధనుంజయ్ కుమార్, కీష్ణయ్య, హోమయోన్ బాషా, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు, అక్బర్ అలీ, పామయ్య, న్యాయవాదులకు మద్దతు పలికారు.

## వృద్ధులు, వికలాంగులపాలిట వరం పెన్షన్



గాలివీడు, జులై 1(ప్రభాతవార్త):

వృద్దులు, వితంతువులు, వికలాంగుల పాలిట వరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అని గోరాన్‌చెరువు మాజీ సర్పంచ్ శ్రీనివాసులురాజు, టీడీపీ నాయకులు కసిరెడ్డి వెంకట శివారెడ్డి అన్నారు. రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశానుసారం సోమవారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ పేద బడుగు బలహీనవర్గాల కష్టాలను ముఖ్యంగా వృద్దులు, వితంతువులు, అనారోగ్యంతో ఉన్నవారు, అంగవైకల్యం కలవారు ఇతరులపై ఆధారపడకుండా సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు సామాజిక భద్రత పెన్షన్ల మొత్తాన్ని పెంపుదల చేసి పంపిణీ చేస్తున్నట్లుగా స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రెడ్డిప్రసాద్‌రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రెండు ఆటోలు ఢీ - వృద్దురాలు మృతి

రామాపురం, జులై 1, ప్రభాతవార్త:



కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయతీ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఆదివారం రాత్రి పొద్దు పోయాక జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ఆటోలు ఢీకొని పటాన్ కరీమున్నీసా (82) అనే వృద్దురాలు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలైనట్లు ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు కడప నగరానికి చెందిన పటాన్ కరిమున్నీసా పటాన్ మస్తాన్ బీ, షావలీలు కలిసి ఆటోలు కడప నుంచి చిన్నమండెంకు వెళ్తుండగా రామాపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయతీ ఆంజనేయ స్వామి గుడి వద్దకు రాగానే ఎదురుగా రాయచోటి నుంచి రామాపురం వస్తున్న మరో ఆటో ఢీకొంది. గాయాలైపాలైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కరీమున్నీసా మృతి చెందింది. పటాన్ మస్తాన్‌బీ, షావలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# వేడుకగా పింఛన్ల పంపిణీ



సచివాలయ సిబ్బంది శ్రీకారం చుట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.7000 ఫింఛన్ అందుకోవడం పట్ల పింఛన్‌దారుల్లో ఆనందోత్సాహాలు పార్టీలకతీతంగా కనిపించింది. గతంలో విడతల వారీగా రూ.1000 అదనం పింఛన్ పెంపును అందుకున్న పింఛన్‌దారులు ఆగస్టు నెల నుండి ప్రస్తుతం అందుకుంటున్న రూ.3000 పింఛన్‌ను ఒకేమారు రూ.1000లు అదనంతో కలిపి రూ.4000లు అందుకోనుండడం పట్ల కూడా పింఛన్‌దారులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నుండే పింఛన్ అందుకునేందుకు పింఛన్‌దారులు ఆతృతగా ఎదురు చూశారంటే అతిశయోక్తి కాదు. జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్‌లు, కూటమి నేతలు ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల కార్యక్రమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పింఛన్‌దారులు ఎవ్వరికైనా అర్హులై ఉండి పింఛన్ అందుకోకుంటే సత్వరం వారికి పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నేతలు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1984లో రూ.30 పింఛన్లకు ఆద్యుడిగా స్వర్గీయ ఎన్టీఆర్ అయితే, 1995లో రూ.30 నుండి రూ.75 లకు ఫించన్లను రెట్టింపు కంటే అధికం చేసిన చంద్రబాబు, 2014లో అధికారంలో ఉన్నప్పుడు రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2000కి పెంచారని, తిరిగి 2024లో సంక్షేమ చరిత్రను పునరావృతం చేస్తూ రూ.3000 ఉన్న పింఛన్‌ను ఒకేమారు రూ.4000లకు పించడమే కాకుండా ఎన్నికల హామీలో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడా కలిపి పెంచిన పింఛన్‌ను జూలై నెలలో అందించడం, దేశంలోనే సంక్షేమ విప్లవమన్నట్టుగా ఇందుకోసం ఏడాదికి రూ.33099 కోట్లతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడాన్ని ఒక అపూర్వ ఘట్టంగా వీరు తెలుగు దేశం పార్టీ నేతలు అభివర్ణిస్తున్నారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా రావడంతో రూ.7000 ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో రాష్ట్రంలో తొలి సంక్షేమ పండుగ మొదలైనట్టుగా వీరు పేర్కొంటున్నారు.

## ఎస్ఐచే చట్టాలపై అవగాహన సదస్సు



రామసముద్రం, జులై 1 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో ఎస్ఐ చంద్రశేఖర్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎలాంటి గొడవలకు పోకుండా కలసిమెలసి ఉండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ విని యోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ పండగాలా నిర్వహణ



రామసముద్రం, జులై 1 ప్రభాతవార్త :

మండలంలో అవ్వాతాతలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సోమవారం ఓ పండగలా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి సచివాలయ సిబ్బందితో ఉదయం 5గంటల నుంచి మండలంలో నేరుగా ప్రతి ఇంటికి వెళ్ళి రూ.7వేలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా ఇచ్చిన మాట ప్రకారం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతారన్నారు. అనంతరం తిరుమలరెడిడపల్లె గ్రామం ఎమ్మెల్యేకు మైనార్టీ నాయకులు అన్సర్‌బాషా, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయకుమార్‌గౌడు, కొండూరు నారాయణరెడ్డి, తిప్పన్న, ప్రశాంత్‌రెడ్డి, శివశంకర్, వెంకటరమణారెడ్డి, క్రిష్ణమోహన్, శీన, బాబాసాబ్, క్రిష్ణప్ప, జావెద్, రమేష్, కిట్ట, శివ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నిమ్మనపల్లె, జులై 1 ప్రభాతవార్త :



పెన్షన్ పంపిణీలో ప్రభుత్వం పెద్దపీట వేసింద ని పార్లమెంటు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. సోమవారం నిమ్మనపల్లె మండలంలో ఆయనపెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా అర్‌జె.వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రకారం జులైనెలలో పెంచిన రూ.4వేల పెన్షన్‌తో పాటు గత మూడునెలల రూ.3000తో పాటు వృద్దులకు రూ.7వేలు పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిరుపేదలను పూర్తిగా విస్మరిస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తొందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అదృష్ట జాతకుడు అరవ శ్రీధర్

మొన్న సర్పంచి నిన్న ఎమ్మెల్యే నేడు విప్...

రైల్వేకోడూరు, జులై 1, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గతంలో ముక్కవారిపల్లె సర్పంచిగా గెలవడంతో పాటు తర్వాత రైల్వేకోడూరు టిడిపి ఇంచార్జ్ కింగ్ మేకర్ ముక్కా రూపానందరెడ్డి ఆశీస్సులతో ఉమ్మడి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయ దుందుభి మోగించిన విషయం విధితమే. అయితే నాలుగుసార్లు వైసిపి ఎమ్మెల్యేగా గెలిచిన కొరముట్ల శ్రీనివాసులు ఐదవ తపా నియోజకవర్గ ప్రజల చేతుల్లో శృంగభంగం తప్పలేదు. ఎన్నికలలో తెలుగుదేశం బిజెపి జనసేన అభ్యర్థులు పోటీపడిన సందర్భంలో కీలకపాత్ర వహించిన రూపానందరెడ్డి కేంద్రంలో చక్రం తిప్పిన తనకంటూ ప్రత్యేక స్థాణంగా తన శిష్యుడికి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించుకొని, విజయంతోనే మంగళగిరిలో కాలు పెడతామని లేని పక్షంలో ఇటు రానే రానని శపథం చేసినా ముక్క రూపానందరెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చించి మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తన అభ్యర్థిని చక్కటి మెజార్టీతో నియోజకవర్గ ప్రజల మన్నలను రూపానందరెడ్డి కుటుంబం సొంతం చేసుకుంది. అదే కోవలో అదిష్టానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మధ్య చక్కటి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న రూపానంద రెడ్డి తన ప్రాబల్యాన్ని అధిష్టానం వద్ద తన బలాన్ని బలపరిచి ఎమ్మెల్యేగా ఉన్న ఆరవ శ్రీధర్‌ను జనసేన అధిష్టానం ప్రభుత్వ విప్‌గా గుర్తించి ఇవ్వడం రూపానంద రెడ్డికి మకుటం లేని మహారాజుగా నియోజకవర్గంలో ముఖ్య నాయకుడిగా ఎదగారని నియోజకవర్గ ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

**వినయ విధేయతేలే పెట్టుబడిగా పెట్టిన అరవ శ్రీధర్:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముక్క వారిపల్లెలో రూపానందరెడ్డి ప్రియ శిష్యుడిగా సర్పంచ్ గా ఎన్నికైన ఆరవ శ్రీధర్ రూపానంద రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా ఎన్నికై తన వినయ విధేయతలే పెట్టుబడిగా పెట్టి అంచలంచెలుగా ఎదిగిన అరవ శ్రీధర్ ముక్క వారిపల్లె లోని సామాన్య దళిత కుటుంబంలో పుట్టిన ఆరవ శ్రీధర్ తన తండ్రి విఆర్ఓగా ఆరవ వెంకటయ్య, తల్లి అరవ ప్రమీలకు మొదటి సంతానం ప్రభుత్వ విప్, రెండవ సంతానం శ్రీలత లు ఇది అరవ శ్రీధర్ కుటుంబ చరిత్ర. అయితే శ్రీధర్ విజయవాడ నందు బిటెక్ పూర్తి చేసి దాదాపు 60 వేల రూపాయలు ఉద్యోగాన్ని అనుభవిస్తూ తమ రాజకీయ గురువు టిడిపి ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యోగాన్ని వదిలేసి రూపానంద రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఉమ్మడి అభ్యర్థిగా ఎమ్మెల్యే నుండి విప్‌గా ఎంపిక కావడం విశేషం. అయితే వైసీపీ ప్రభుత్వంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే ఒక్కదపా విప్‌ను ప్రసాదించారని అయితే ప్రస్తుత ఉమ్మడి ప్రభుత్వం మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన అరవ శ్రీధర్‌ను నెల రోజుల్లోనే ప్రభుత్వ విప్‌గా ఎంపిక చేయడం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అటు వళితుల్లోనూ, ఇటు రాజకీయ విశ్లేషకులు లోను ఎంతో గొప్ప విషయమని చర్చించుకుంటున్నారు. అయితే వీటన్నిటికీ అరవ శ్రీధర్ వినయము, విధేయత పెట్టుబడిగా కలిగి ఉండడం రాజకీయ అదృష్టం అరవ శ్రీధరకు కలిసోచ్చిందని చెప్పవచ్చు

## చంద్రమ్మ భౌతిక కాయానికి నివాళి



చిన్నమండెం, జులై 1, ప్రభాత వార్త :

చిన్నమండెం మండల కేంద్రమైన బాలచంద్రయాదవ్ అక్క చంద్రమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు వారి స్వగ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :



ప్రజలు గ్రీవెన్స్ సెల్‌లో విన్నవించుకొన్న సమస్యలను గడువులోపు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ హరిప్రసాద్ తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని సుమారు 20మంది వరకు వివిధ రకాల సమస్యలపై విన్నవించుకొన్నారు. ఎక్కువుగా భూ సమస్యలపై ప్రజలు విన్నవించుకోవడం జరిగింది. ఈసందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజలు ఆధారాలతో కూడిన సమస్యలు విన్నవిస్తే వారంలోపు పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. పరిష్కారం కాని సమస్యను ఎండార్స్‌మెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ సెల్‌కు బికెపల్లి, కోళ్ళబైలు, బసినికొండ గ్రామాలకు చెందిన విఆర్‌ఓలు హాజరు కావాలన్నారు. ఎక్కువుగా ఆప్రాంతాల్లో భూసమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. డివిజన్‌స్థాయి అధికారులు కూడా హజరు కావాలన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



ఒంటిమిట్ట, జులై 1, ప్రభాతవార్త:

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమ ంత్రి చంద్రబానాయుడుతోనే సాధ్యమని మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, మం డల టిడిపి సీనియర్ నాయకుడు యస్‌వి రమణ తెలిపారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో చం ద్రబాబుపటానికి పాలాభిషేకం చేశారు. ఆనంతరం అన్ని గ్రామాలలో పెన్షన్‌లను పంఫిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆభివృద్దే ప్రభుత్వం లక్ష్య మన్నారు. ముఖ్యమంత్రి చంబ్రాబునాయుడు చెప్పిన అన్ని హామీలను నెరవేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రఘురాంరెడ్డి, చాపల సుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహాలు, తుమ్మలకుంట ఈశ్వరయ్య పాల్గోన్నారు.

## చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం



ఒంటిమిట్ట, జులై1, ప్రభాతవార్త:

మండలం కేంద్రమైన ఒంటిమిట్టలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. సోమవారం ఎన్టీఆర్ బరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంబించారు. రాష్ట్ర మాజీ డైరక్టర్ కోమరా వెంకటసరసయ్య, మాజీఎంపిటిసి, రాష్ట్ర మహిళానాయకురాలు ఒబినేని సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా కోమరా వెంకటసరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు చెప్పిన విధంగా పెన్షన్‌ను 7000 రూపాయలు ఎంఫిణచేశారు. చంద్రబాబునాయుడు చెప్పిన మాట తప్పరన్నారు. రాష్ట్ర ఆభివృద్దే చంద్రబానాయుడు లక్ష్యమన్నారు. మండలంలోని ఆన్ని గ్రామాలలో ఒక పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మాజీ డైరక్టర్ మెదుగుల పెంచలయ్య, మండల టిడిపి నాయకులు పామూరు సుబ్రమణ్యం, మామిళ్ళ ఈశ్వరయ్య, బాలమునెయ్య, డాక్టర్ శివకుమార్, న్యాయవాది రామదాసు, న్యాయవాది ఆదినారాయణ, శ్రీహరి, బోగా శంకరయ్య, బివిరమణ, పసుపులేటి మల్లికార్జున, వెంకటరమణ, మామిళ్ళ కృష్ణయ్య, పత్తి కృష్ణయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ఇచ్చిన మాటను నిలుపుకున్నాం

పెండ్లిమర్రి, జులై 1, ప్రభాతవార్త:



గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కూటమికి విజయాన్ని అందించారని ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశమే తమ ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెల్లటూరు పంచాయతీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరై ప్రసంగించారు. టీడీపీ మహిళా నాయకురాలు అంజలి, మైన్స్ నాగమల్లారెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డిలు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకున్నారని పింఛను రూ.4వేలు ఏప్రిల్ మాసం నుంచి ఇవ్వడం జరుగుతుందని చెప్పిన మేరకు మరో రూ.3వేలు కలిపి ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయడమే తమ ప్రభుత్వ ధ్యేమన్నారు. అభివృద్ధి పరంగా ప్రణాళికలు రచించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. తనకు అధిక మెజార్టీ ఇచ్చి గెలిపించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పండుటాకులకు పింఛన్ల పండగ

రామాపురం, జులై 1, ప్రభాతవార్త:

వృద్దులు, వితంతువులు, వికలాంగులకు 2024 జులై 1 పింఛన్ల పండగ అని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి చంద్రమౌళి అన్నారు. గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి పింఛన్లు రూ.7వేలు పంపిణీ ప్రారంభించారు. సంక్షేమ పథ కాలకు దేశంలో ఆద్యుడు ఎన్టీరామారావు అని ఎస్సీ, ఎస్టీలు వెనకబడిన తరగతుల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మండలంలోని 13 పంచాయతీలలో గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు తెదేపా నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, నల్లగుట్టపల్లి మాజీ ఎంపీటీసీ రవికుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం టీడీపీ ఉపాధ్యక్షుడు గడికోట విజయభాస్కర్‌రెడ్డి, చిట్టిరెడ్డి, ధనుంజయరెడ్డి, రామకృష్ణగౌడ్, శివారెడ్డి, బాలకృష్ణ, మహబూబ్ బాషా, లక్ష్మిరెడ్డి, రాంబసిరెడ్డి, టీడీపీ తెదేపా నాయకులు అన్నయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీ హాజరైన విజయమ్మ



అట్లూరు,జులై 1,ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ సూర్య నారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో వేములూరు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.మండలంలోని 12 గ్రామపంచాయతీల గ్రామాలకు చెందిన పింఛన్లను వారి ఇండ్ల వద్దకే అందజేయడం పట్ల లబ్ధిదారులు చంద్రబాబుకు చెప్పినట్లే నాలుగు వేలకు పెన్షన్ పెంచి ఇవ్వడంతో పాటు ఏప్రిల్, మే,జూన్ మాసాలకు 1000 రూపాయలు చొప్పున పెంచి నేరుగా ఒకేసారి 7000 రూపాయలు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రమాదేవి,మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,నందగోపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆమర్ నాథ్ రెడ్డి,కొండూరు సర్పంచ్ సుధా,తెలుగు యువత అధ్యక్షులు జయకృష్ణారెడ్డి, తాలుకా ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి సతీమణి




చిన్నమండెం, జులై 1, ప్రభాత వార్త :
మండలంలో సోమవారం పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పలు గ్రామాలలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరిత టిడిపి శ్రేణులతో కలిసి పాల్గొని వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛను 4వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి 3వేలు కలిపి 7వేలు ఇండ్ల వద్దనే అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అర్హత కలిగి పింఛన్లు రాని వారు తమ దృష్టికి తెస్తే వారికి మంజూరు చేస్తామని తెలిపారు. సిబ్బంది లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా వారి వారి ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి సందేశ పత్రంతో పాటు పింఛన్లు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. వాటిపై స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్దులకు వికలాంగులకు ఫించన్‌ల పంపిణీ

రాజుపాళెం,జూలై 1,ప్రభాతవార్త.
మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సోమవారం వృద్దులకు, వికలాంగులకు ఉదయం నుండి గ్రామసచివాలయం అధికారులు,మండల,గ్రామస్థాయి టిడిపి నాయకులు వారి ఇళ్ళవద్దకు వెళ్ళి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం పెంచిన ఫించన్ రూ.4 వేలు దానికి తోడు ముందు 3నెలలకు చెందిన రూ.3 వేలు కలిపి మొత్తం రూ7వేలు అందించటంతో వారందరు సంతోషంను వ్యక్తంచేశారు. మండల వ్యాప్తంగా 4753మందికి రూ.3కోట్ల12లక్షల47వేలు ఫించన్ అంధించవలసి ఉండగా 4532 మందికి రూ.2కోట్ల 98లక్షల56500లు పంఫిణీ చేశారు. దీంతో 95,5శాతం పూర్తి చేసినట్లు సచివాలయ అధికారులు, ఇఒపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్ తెలిపారు.పలు గ్రామాలలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.



## ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం , జూలై 1 ప్రభాతవార్త :
మండల పరిధిలోని గ్రామాల వారీగా ఇంటింటికి తిరిగి సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మొదటి నెల నుంచే ఎన్నికల హామీల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోలో హామి ఇచ్చిన ప్రకారం పెన్షన్ పెంపు తొలి నెల నుంచే వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, కళాకారులు ఇలా పలువురికి రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పెంపు వలన ప్రభుత్వంపైనెలకు రూ.8.19 కోట్లు అధనపు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధకారి శివ, మల్లేశ్వరప్ప పర్యవేక్షణలో మల్లికార్జున, ఈఓపీఆర్‌డి జాన్ కెనెడి, పంచాయతీ కార్యదర్శులు టీడీపీ మండల నాయకులు పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజశివ యాదవ్, బోలా శ్రీనివాసులు, టీడీపీ నాయకులు ఇటుకల విజయ్, శీలం నరేంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి చిన్నపిల్లలకు ప్రాణాంతకం

చిట్వేలి, జులై 1, ప్రభాతవార్త:
అతిసార వ్యాధి 5 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రాణాంతకమని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి పేర్కొన్నారు. సోమవారం సంగాదేవిపల్లిలో ఈ వ్యాధి కారణాలు, నివారణా మార్గాలపై ఐసీడీఎస్ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైరస్ ద్వారా వ్యాపించే ఈ వ్యాధి రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో రోటవైరస్‌తో సంక్రమిస్తుందన్నారు. విరోచనాలు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కాచిన నీటిని తాగడం, తరచూ చేతులను శుభ్రంగా ఉంచుకోవం, వేడి ఆహారాన్ని తినడం, ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం విధిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్ విశాలాక్షి, టీచర్ సతీష్, అంగన్‌వాడీ వర్కర్లు సుబ్బలక్ష్మి, సుబ్బరత్న, విజయ, హెల్పర్లు, మహిళలు, పిల్లలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ఒక వరం





బద్వేలు, జూలై 1 ప్రభాతవార్త :
ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు పేదలకు 4వేలు పెన్షన్ ఇస్తానని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన 10 రోజులలోపే వృద్దులకు ఎన్టీఆర్ భరోసా పంపిణీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువనేత రితేష్‌రెడ్డి అన్నారు. సోమవారం 1వ తేది ఉదయం తెల్లవారకముందే 6 గంటలకే ప్రతి ఇంటిముందు సచివాలయం సిబ్బంది ప్రత్యక్షమై పేదలకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని వాటిలో భాగంగా కాశినాయన, కలసపాడు, బి.కోడూరు, బద్వేలు, పట్టణాలలో తాను స్వయంగా పాల్గొనడం జరిగిందన్నారు. చెప్పిన మాట ప్రకారం మూడు నెలలకు నెలకు రూ.1000లు చొప్పున జూలై నెల 4 వేలు మొత్తం 7 వేలు రూపాయలను వృద్దులకు పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలో ఎవరూ చేయలేరని రితేష్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా 6 గంటలకల్లా పేదల ఇంటికి వెళ్లి వృద్దులకు, వితంతువులకు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమన్నారు. బదేవ్లు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కరోజులోనే ప్రతి అర్హుడికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదొక పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకునే సమయమని ఆనందంలో వృద్దులు, వికలాంగులు వితంతువులు ఉన్నారన్నారు .వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేల్లకు రూ.1000లు పంపిణీ చేస్తే కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి10 రోజులకే రూ.1000లు పెంచి వారికి ఇవ్వడం జరిగిం దన్నారు. సచివాలయం సిబ్బంది ప్రతి అర్హుడికి పెన్షన్ అందేంతవరకు పని చేస్తానని ఎవరైనా రానియెడల నమోదు చేసుకోవాలని తెలిపారు. బద్వేలు పట్టణం కోటవీధిలో తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, గురురాజ, శింగసాని బుజ్జి, వెంగళరెడ్డి, లాయర్ ప్రసాద్, నానబాల వెంకటేశ్వర్లు ,కొర్రపాటి సురేంద్ర, తుడిమెళ్ల మురళి, శింగంశెట్టి వెంకటసుబ్బయ్య, రాజేష్, మిత్తికాయల రమణ, మువ్వా నరసింహులు, షరీఫ్, తుడిమెళ్ల సురేష్, ఝాన్సీ, సుదర్శన్, తదితరులు పంపిణీ చేశారు. అనంతరం యువనేత రితేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేసి కలసపాడులో రంతుగోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరు

# పెరిగిన పింఛన్లతో లబ్ధిదారుల్లో ఆనందం

చిట్వేలి, జులై 1, ప్రభాతవార్త:
ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట ప్రకారం పింఛన్ల పెంపుపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయం కూటమి విజయంలో ఒక చారిత్రాత్మకమని మండల కూటమి నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించారు. పింఛన్ల పంపిణీలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళలు మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, అంగవైకల్యం తదితర 28 వర్గాలకు చెందిన వారికి పెరిగిన పింఛను మొత్తాన్ని ఒకే సారి ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. ప్రతి గ్రామంలోనూ పింఛను పొందిన లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా 576 మంది లబ్ధిదారులకు గాను రూ.3.92కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకేపాటి వెంకటరెడ్డి, యువ నాయకులు కాకర్ల నాగార్జున, సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు, జనసేన నాయకులు మాదాసు నరసింహ, ఉపసర్పంచ్ బాలురెడ్డయ్య, టీడీపీ మండల లీగల్ సెల్ అధ్యక్షులు నాయిని బాలాజీ, బొంతల నాగేశ్వరరావు, కొనిశెట్టి సుబ్బరాయుడు, షబ్బీర్, గూడూరు నాగరాజు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



# హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీనివాసుడు







బద్వేలు అర్బన్, జూలై 1, ప్రభాతవార్త :
పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం టిటిడి వేద పండితులు ఎ.మనోహరాచార్యులు, శిశ్యబృందం నరసింహకుమార్, హరిక్రిష్ణ, కృష్ణమాచార్యులు, పవన్‌కమార్, దినేష్ క్రిష్ణ, వేద మంత్రాలతో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్రోక్తంగా నిర్వహించడం జరిగింది. ఉదయం చతుస్థానార్చన, లక్ష్మీనారాయణ హోమం, వేద స్వస్తి, తీర్థ ప్రసాద వినియోగం, అనంతరం సాయంకాలం హనుమంత వాహనం పైన శ్రీవారు పుర వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. పురవీధులలో పలువురు భక్తులు భక్తి శ్రద్దలతో స్వామివారికి మంచినీరు వార పోసి, కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, కమిటీ సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, కంచర్ల గంగిరెడ్డి, మాడపూరు వెంకట రమణ, సిరిగిరి నారాయణ, నాగూరు సిద్దయ్య, చీదెళ్ళ వెంకటరమణయ్య, సూరి సుబ్బారావు,కటారు పీరయ్యతో పాటు తుంగా శేషయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తారు జగదీష్, అనిత్, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, సర్వేయర్ పెంచలయ్య, సాయి, హరీష్, ధనలక్ష్మి, రుక్మిణి , ద్రాక్షాయణి దేవి తో పాటు పలువురు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణోత్సవం : శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు మంగళవారం 9గంటల నుంచి శ్రీ వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని కావున భక్తాదులు స్వామివారి కళ్యాణంలో పాల్గొని అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని భక్తులు స్వీకరించగలరని ఆలయ కమిటి , పూజారి వీరేశాచార్యులు పేర్కొన్నారు.

# డయేరియా పట్ల అవగాహణతో మెలగండి

ముద్దనూరు, జూలై 01, ప్రభాతవార్త:
డయేరియా స్టాప్ ప్రోగ్రాంలో భాగంగా ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారిణి కరిష్మా ఆధ్వర్యంలో సోమవారం రోజు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో డాక్టర్ మాట్లాడుతూ 5సంవత్సరాల లోపల పిల్లల పట్ల ఏఎన్‌ఎంలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఏ బిడ్డకు వాంతులు, విరేచనాలు లేకుండా చూడాలని ముందు జాగ్రత్తగా చిన్న పిల్లల తల్లి, తండ్రులకు వాంతులు, విరేచనాలను గురించి ఆరోగ్య విద్య ద్వారా చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమం జూలై 1 నుండి ఆగస్టు 31వరకు రెండు నెలల పాటు గ్రామాలలో, పట్టణాలలో ప్రజలకు అర్ధమయ్యే విధంగా తెలియజేయాలని ఆమె తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, యామవరం, బొందలకుంట, నల్లబల్లి గ్రామాలలో ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శోభాకుమారి, జాన్సన్, జగదీష్, పద్మావతి, లక్ష్మిదేవి, తేజ, రాజమ్మ, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ముద్దనూరు, జూలై 01, ప్రభాతవార్త:
ముద్దనూరు మండలం మాధన్నగారి పల్లి గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సోమవారం నాడు. ఈ సంధర్బంగా ఆయన లబ్దిదారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సంధర్బంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా పెన్షన్ 7000ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజలకు ఒక పండుల లాంటిదని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి సాధ్యమని, పెన్షన్ పెంచడం ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాల ద్వారా మేలు జరుగుతుందని పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడు చింత శివరామిరెడ్డి, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే మాధవిరెడ్డికి సన్మానం

కడప కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:
గత ఐదేళ్ల జగన్ పాలనలో వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని గ్రంథాలయ మాజీ ఛైర్మన్, సీనియర్ నాయకలు అందూరి రాంప్రసాద్‌రెడ్డి, సాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు విమర్శించారు. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవిరెడ్డిని కడప నగరంలోని వారి నివాసంలో గ్రంథాలయ మాజీ ఛైర్మన్, సీనియర్ నాయకులు అందూరి రాంప్రసాద్‌రెడ్డి, సాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్, జేసీని కలిసిన ప్రతినిధులు



కడప కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:
మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కడప జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రజలకు శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా, ఎప్పటికప్పుడు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలుపరిచారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్‌ను వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ప్రశంసించారు. ఈ మేరకు సోమవారం కడప జిల్లా సచివాలయంలో బీజేపీ నాయకులు లక్ష్మణరావు, టీడీపీ నాయకులు మనోహర్, ఆమ్‌ఆద్మీ నాయకుడు శ్రీనివాసులు కలెక్టరు విజయరాజరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్‌లను కలిశారు. సార్వత్రిక ఎన్నికలు సక్రమంగా విజయవంతంగా నిర్వహించడంపై ప్రశంసించి అభినందనలు తెలిపారు.

## 98శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

మైదుకూరు జులై 1, ప్రభాతవార్త :
మైదుకూరు మండలంలో నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెంచన్ల పంఫిణీ కార్యక్రమంలో మెదటిరోజు సోమవారం 98శాతం పంపీణీ పూర్తి చేసినట్లు ఎంపిడివో ఫజుల్ రహిమాన్ తెలిపారు. మండలం మొత్తం 4,715 పించన్లు ఉండగా అందులో మొదటి రోజు 4,623 పించన్లు పంఫీణీ చేసినట్లు ఆమన తెలిపారు, గ్రామంలో లేనివారి 92 పించన్లు పంచవలసి ఉన్నవని అవి రేపు పూర్తి చేస్తామని తెలిపారు, పించన్ల పంఫీణీ కార్యక్రమంలో ఎంపిడివో ఫజుల్ రహిమాన్ పాల్గోన్నారు.



## జింక పిల్లను కాపాడిన మానవత్వం



తంబళ్లపల్లె, జులై 1, ప్రభాతవార్త:
మండల కేంద్రం సమీపంలోకి దారి తప్పి వచ్చి ఊర కుక్కల బారిన పడుతుండగా పలువురు కుక్కల బారి నుంచి కాపాడి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం సాయంత్రం సమీప అటవీ ప్రాంతం నుంచి దారి తప్పి వచ్చి తంబళ్లపల్లెకు సమీపంలోని చేలూరి వాండ్లపల్లి వద్దకు చేరింది. అక్కడ ఊర కుక్కలు జింకపిల్లపై దాడికి యత్నించాయి. అదే సమయంలో అక్కడే ఉన్న తెదేపా నాయకుడు పురుషోత్తంతో పాటు కొందరు యువకులు జింకను కాపాడారు. జింక పిల్లకు వైద్యం కోసం పశువుల డాక్టరును పిలిపించి ప్రాథమిక చికిత్సలు చేయించి స్థానిక ఫారెస్టు అధికారులకు అప్పగించడానికి సమాచారం అందించారు. జింక పిల్లను ఆదుకున్న పురుషోత్తంతో పాటు యువతను స్థానిక మెడికల్ వెంకటరామయ్య ప్రశంసించి అభినందించారు.

## అతిసారా నియంత్రణ
# అవగాహనతోనే సాధ్యం

కేవి.పల్లె, జూలై 01 ప్రభాతవార్తః
మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్ రేష్మా ఆశా కార్యకర్తల స్థాయి నుంచి ఆరోగ్య సిబ్బంది అందరూ తప్పనిసరిగా అతిసారా నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జూలై 01 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు నిర్వహించనున్న స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని పీహెచ్‌సీలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిసారా నియంత్రణలో అవగాహన చాలా కీలకపాత్ర పోషిస్తుంది కావున సిబ్బంది అందరూ గ్రామస్థాయిలో ప్రతిరోజు ఆరోగ్య , విద్య సమావేశాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు, వద్దులు అతిసారా బారిన పడితే సకాలంలో వారికి చికిత్స అందకపోతే ప్రాణాపాయం కలిగే అవకాశం ఉందని తెలియజేయాలన్నారు. సురక్షితమైన తాగునీటిని ఉపయోగించడం సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం శాస్త్రీయ మరుగుదొడ్ల వాడకం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం శిశువులకు మొదటి ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే తాగించడం అనుబంధ ఆహారం అందజేయటం, రోటా వైరస్, తట్టుకు టీకాలు వేసుకోవడం, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేసుకునే విధానాన్ని గ్రామస్తులకు నేర్పించాలన్నారు. జిల్లేళ్లమంద, నూతనకాలువ, మారెళ్ల గ్రామాలలో వైద్యురాలు డాక్టర్ సాయి శిరీష ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. సామాజిక ఆరోగ్య అధికారిని భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ పురుషోత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కేవి.పల్లెలో 104 వాహన సిబ్బంది ఆరోగ్య, విద్య బోధించారు. వంకవడ్డెపల్లె గ్రామంలో ఆరోగ్య కార్యకర్త రహీన బేగం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సులు రమాదేవి, లలిత, సూపర్‌వైజర్ రుక్మిణి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.